కథానిక  సి. డి. ప్రసాద్

# "రోగం వస్తే బాగుండు రోగం కుదుర్తుంది"

రావూస్ ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో ప్రత్యేకమైన గదిలో మంత్రి గారు చికిత్సతీసుకొంటున్నారు. డాక్టర్ రావు గవర్నమెంటు ఆస్పత్రిలో పని చేస్తూ ఒక ప్రైవేట్ క్లినిక్ నడుపుతున్నారు. ఆ క్లినిక్ ఆయన పేరుమీద ఉందో, ఆయన తమ్ముడి పేర ఉందో గాని రావుగారే అక్కడ డాక్టరని అందరికీ తెలుసు.

గవర్నమెంటు ఆస్పత్రి స్కెలిటన్ స్టాఫ్‌తో నడుస్తుంది. అక్కడ డాక్టర్లు, నర్సులు, తోటీలు, దాదాపు అన్ని రకాల వాళ్ళు నెల రోజులుగా స్ట్రైక్‌లో ఉన్నారు. కారణం మామూలే. అవసరాలకు సరిపడిన వేతనాలు ఇమ్మని. మంత్రి గారు కూడా మామూలు కారణాలు చెప్పి బిగతీసుకున్నారు. 'ప్రభుత్వానికి డబ్బులేదు. పయిగా అత్యయిక పరిస్థితి. సానుభూతికేం కొదవ లేదు. ఇప్పటికే ఇస్తున్న వేతనాలు చాలా మందితో పోలిస్తే ఎక్కువ. ఇదే పని చేస్తు ఎక్కువ వేతనాలు తెచ్చుకొంటున్న వాళ్ళలో పోల్చుకోవడం దేశభక్తి కల వాళ్ళు చెయ్యవలసిన పని కాదు. దేశద్రోహుల వలలోంచి తప్పుకొని అరాచక శక్తులు పన్నుతున్న ఉచ్చుల్ని అర్థం చేసికోవలసిందని హితవు''.

మంత్రి గారు వారం రోజులుగా ఆస్పత్రిలో ఉన్నారు. ఆయనకి నర్సులు, డాక్టర్లు చేస్తున్న సేవలు, ఉచ్చ దగ్గిర్నుంచీ ఎత్తి పారపోస్తున్న తోటీ చాకిరీ అన్నీ అర్థం అవుతూనే ఉన్నై. అలాంటి వాళ్ళకి కాస్త వేతనాలు పెంచడంలో బేసబబేమీ లేదని ఆయన మనస్సు అంగీకరించింది. తోటీని పిలిచి అడిగాడు జీతం ఎంత అని. అతను చెప్పింది విని ఆయన మనస్సు దిగ్భ్రమ చెందింది. గవర్నమెంటు ఆస్పత్రిలో ఇస్తున్నదాని కన్నా తక్కువ. అసలు గవర్నమెంటు ఆస్పత్రిలో ఇస్తున్నదే తక్కువ అని గదా సమ్మె! అదేగా తానూ చెప్పుకొంటున్నది.

రావుగారొచ్చినప్పుడడిగాడు "ఇదేం అన్యాయమయ్యా, మరి నువ్వు కూడా సమ్మె చేస్తున్నావ్ కదా జీతాలు పెంచాలని. ఇక్కడ వాళ్ళకింత తక్కువేమిటి? పయిగా నీ చార్జీలు కూడా స్పెన్సరు రేట్లాయె. రావుగారు నవ్వాడు. దానర్థం ఆ ఇచ్చిందానికే తృప్తపడి పనిచేసే తోటీలు బోలెడుమంది దొరుకుతారు. అని. అదీగాక పేషెంట్లు దగ్గిర నుంచీ వాళ్ళకి దండిగానే దొరుకుతుంది. పేషెంట్లు ఇవ్వగల వాళ్ళే. మంత్రిగారు నవ్వాడు. 'ఇలా నాలుగురోజులు జరిగితే ప్రకాశం ఊరుకోడయ్యా. మీ తోటీల్ని ఆర్గనైజ్ చేసి యూనియన్ లేవదీస్తాడు' అంత వరకూ లాక్కండి'' అని సలహా ఇచ్చాడు. ప్రకాశం అంటే ఇప్పుడు ఆస్పత్రి అన్ని రకాల వాళ్ళని ఒక్క తాటి మీద నడిపిస్తున్న నాయకుడు. డాక్టర్లకే ఆయన మద్దతు ఉంది. రావుగారు మళ్ళీ నవ్వారు. 'ప్రకాశం మన

జోలికి రాదులే' అన్న విశ్వాసం ఆ నవ్వులో కనబడింది మంత్రి గారికి.

ఊరికే బెడ్ మీదే ఉంటంవలన మంత్రిగారికి పాపం మంచి ఆలోచన లొస్తున్నై. బడుగు జనం మీద అంత నిర్దయ పూనడం పెద్ద గొప్ప అనిపించ లేదు ఆయనకు. ఏదో రకంగా సమ్మె అంతం అయ్యేలా చూసి వాళ్ళు అడిగిం దేదో ఇస్తే? అది మహా ఎంత గనకా! బాగుందనిపించింది. కాని దానికి ఒకటే అడ్డు. ప్రకాశం, అతని యూనియన్ అవతల పార్టీ. సమ్మె అవతల పార్టీ పొలిటికల్ గైన్స్‌కోసం నడిపిస్తోంది. ఆ విషయం గుర్తుకు రాగానే మంత్రిగారి జాలి హారతి కర్పూరంలా హరించు కొని పోయి కోపం వస్తుంది, దాంతో మూలుగు వచ్చి కళ్ళుమూసుకున్నారు. ఉద్రేకం మంచిది కాదన్న డాక్టర్ సలహా నెమరేసుకొని ఆలోచనలు మానే ప్రయత్నం చేశాడు. సిస్టర్ వచ్చి 'హైరాన పడకండి' అని చెప్పి నిద్ర మాత్ర ఇచ్చి వెళ్ళి పోయింది. మంత్రి గారికి నిద్రపట్టింది.

ఆయనకి మెలకువ వచ్చి చూసే సరికి ముందు కలా అనిపించింది. ఆ తర్వాత నమ్మక తప్పింది గాదు. పక్క బెడ్ మీద ప్రకాశం ఉన్నాడు. డాక్టర్ రావ్ అతని పక్కనే నిల్చుని చూస్తు న్నాడు పల్సు. ప్రకాశం మత్తులో ఉన్నాడు.

పది రోజుల బట్టీ ఇద్దరూ అలా ఆ గదిలోనే ఉన్నారు ముక్కులో గొట్టా లతో. మాట్లాడ వద్దని డాక్టరు చెప్పినా వాళ్ళు ఏదో మాటాడు కొంటునే ఉన్నారు. దట్టమైన పొరలు మంచులా కరిగిపోయి వాళ్ళు అనేక విషయాల మీద తమ అభిప్రాయాలు దాదాపూ ఒకటే అని గ్రహించుకున్నారు. ప్రకాశం మంత్రిగారి స్థానంలో ఉంటే ఇప్పటి మంత్రిలాగే ప్రవర్తించే వాళ్లనీ, మంత్రి గారు ప్రకాశం స్థానంలో ఉంటే అచ్చం ప్రకాశంలోనే నడిచేవాళ్ళనీ అను కొన్నారు. ఇద్దర్ని ఎరిగిన 'రావ్' బల పరిచాడు. "మీ రిద్దరూ మనుష్య ప్రకృ తులుదృష్ట్యా ఒకేరకం మంచి వాళ్ళు గూడా- అయితే రాచకీయాల అవసరం దృష్ట్యా భిన్న ధృవాలు" అన్నాడతను. రాచకీయాలు మానవత్వాన్ని మంట కలపాలా? అన్న ప్రశ్న ఆ ముగ్గురి మధ్య అలాగే నిలిచి పోయింది.

సమ్మెవల్ల సామాన్యజనం ఎన్ని కడగళ్లకి లోనవుతోందో - ఖరీదయిన క్లినిక్‌లో వాళ్ళు ముగ్గురూ చాలా సందర్భాల్లో ముచ్చటించు కున్నారు. ఎవరికి వాళ్ళే అవతలి వాళ్ళు కారణం అనుకొంటునే, ఎవరకి వాళ్ళం హిపాక్రాట్స్‌లా ప్రవర్తించటం లేదా అన్న అనుమానం కూడా వాళ్ళకి రాక పోలేదు.

పరిస్థితిలో మరో అవాంతరం వచ్చింది. ఆక్సిజన్ కంపెనీ సమ్మె ఆరం భం కావడంతో రావుగారి క్లినిక్‌కు కూడా ఆక్సిజన్ అందని పరిస్థితివచ్చింది. అ సమ్మెదారులు ఎవరి మాటలు విన కుండా, మొండిగా సమ్మెలోకి దిగారని, ముందు నోటీసు గూడా ఇవ్వలేదని పత్రి కలు రాశాయి. ప్రజలకి ఊపిరి ఆక్సిజన్. అలాంటి ఆక్సిజన్ ఉత్పత్తిలో సమ్మె పరిస్థితిలోనూ సహించదగింది కాదనీ - అసలు అవసర పరిశ్రమల్లోనూ, విభాగాల్లోనూ సమ్మె హక్కు తొలగిం

చాలనీ పత్రికలు సంపాదకీయాలు రాశాయి.

వాళ్ళ సమ్మె విరమించనున్న ఒక పత్రం మీద మంత్రిగారు సంతకం చేశారు, ప్రకాశం చెయ్యలేదు. డాక్టరు గారు చేశారు- తమ సమ్మెకీ, సమ్మెకీ తేడా ఉంటుందనీ, స్కెలిటన్ సర్వీస్ తాము నడుపుతున్నామనీ, అలాంటిది సమ్మెదారులు ఏవీ చెయ్యడంలేదనీ ఒక వివరణ గూడా చెప్పి. ఆ వివరణ చూడగానే ప్రకాశం కూడా సంతకం అంటించాడు.

అయితే ఆక్సిజన్ సమ్మె ఆగలేదు. వాళ్ళ కారణాలు వాళ్ళకున్నై. ఎంత ప్రాణ వాయువు ఉత్పత్తిచేసినా, వాళ్ళ బతుకులూ అందరిలాంటివేగా. రావుగారి ఆస్పత్రిలో ఆక్సిజన్ సిలెండర్లు తక్కువ స్టాకులో ఉన్నై. గవర్నమెంటు ఆస్పత్రిలో ఈ మధ్య వాడకం లేదు కాబట్టి చాలా ఉన్నై, కానీ వాటితో కూడా తాళం చెవులు సమ్మె తీవ్ర మయిన రోజున ఎవరో కాజేసి మళ్ళీ ఇవ్వలేదు. ఆ రహస్యం, వాటి ఉనికి ప్రకాశంకీ తెలుసు, రావుగారికీ తెలుసు. మంత్రిగారు మౌనంగానే మీ యిష్టం, నేను కళ్ళు చెవులు మూసుకున్నానన్న భంగిమ పెట్టారు. దాంతో నాలుగు రోజులు రావ్‌గారి ప్రత్యేకమైన పేషెంట్లకు ఆక్సిజన్ అందతూవచ్చింది. కానీ రహస్యం దాగేలాగ లేదు. సమ్మెదార్లలోనూ లక్ష చీలికలున్నై. అందుకని ఆ తాళం చెవులు మళ్ళీ వాటి స్థానంలోకి వెళ్ళిపోయినై.

గొట్టాలు తీస్తే ఊపిరాడని రోగం వాళ్ళవి. ఒక రోజు ఉన్న ఒక్క సిలెండరూ మంత్రిగారూ, ప్రకాశం ముందు మీరంటే మీరని అనుకోవడం విన్న రావ్‌గారు తన పాత్ర ఏమిటి ఈ నాటకంలో అనుకోక ఒక తప్పింది కాదు.

ఆ రోజు అనుకోంది తటస్థించింది. రావుగారి ఆస్పత్రిలోని తోటీలు రాలేదు. వాళ్ళకొక చోటా నాయకుడు దొరికాడు. రావ్‌గారు అదిరి పోయ్యారు. ప్రకాశం చోటా నాయకుణ్ణి పిలిచి మాట్లాడాడు. తను బయటికి వచ్చింతర్వాత ఈ విషయం పరిశీలిస్తానని అన్నాడు. ఛోటా నాయకుడి కిది నిచ్చెనలాంటి సమయం అని అర్థమైపోయింది. పరిస్థితి చెయ్యిదాటి పొయ్యేలోగానే నీళ్ళుచల్లడం మంచిదని మంత్రిగారూ, ప్రకాశం రావుగారికి నచ్చచెప్పి వాళ్ళ జీతాలు పెంచేలాచూశారు. రావుగారు కొంచెం వెటకారంగా "మీరిక్కణ్ణుంచి త్వరగా కదలండి. లేకపోతే మా క్లినిక్ మూత పడుతుం"దన్నారు.

అలాగే కదలక తప్పింది గాదు. ఎందుకంటే ఇద్దరికే కొంచెం మేజర్ టెస్ట్‌లూ, ట్రీట్‌మెంటూ అవసరం అని తేలింది. ఆ సౌకర్యాలు గవర్నమెంటూ ఆస్పత్రి,లో గాని దొరకవు.

గవర్నమెంటు ఆస్పత్రిలో చేరిన


### చిరునామా మార్పు

'అభ్యుదయ' కు సంబంధించిన ఉత్తరాలు, పంపే రచనలు ; మని ఆర్డర్లు, డ్రాఫ్టులు, చెక్కులు మొదలైనవి యీ దిగువ చిరునామాకు పంపవలసిందిగా విజ్ఞప్తి.

ABHYUDAYA,
R - 3, Llyods Estate,
Madras – 600 014

తర్వాత 'స్కెలిటన్ సర్వీస్' ఎలాంటిదో మంత్రి గారికీ, ప్రకాశంకీ అర్థం అయింది. రావ్‌గారి 'ఆర్గ్యుమెంటు రావ్ గారికే బోధపడింది, ఇదివరకు వాళ్ళకు అర్థం కాలేదని కాదు. ఇప్పుడనుభవంలోకి వచ్చింది. తన వొంటిమీది పుండు బాధ తనకు తెలిసినట్లు!

దేశభక్తులయిన మంత్రిగారికి వైద్యసదుపాయం అందటం లేదని, బయట ఆయన పార్టీ వాళ్ళు అరుస్తున్నారు. కార్మిక నాయకుడికి కావాలనే వైద్యంలో తాత్సారం చేస్తున్నరని ఆయన పార్టీ వాళ్ళు సమ్మెలో మరో నినాదం లేవదీశారు.

వైద్యం అత్యవసరం అయినా, అందడంలేదని మంత్రిగారూ, ప్రకాశం బయట పడకపోయినా, రావు గారు మాత్రం చెయ్యిదాటి పోతోందని దిగులు పడడం వాళ్ళు విన్నారు.

ఎదో తీగెలు కదిలినై. ఏవో విమానలు వచ్చినై. సమ్మె అందరికి సమ్మతం అయ్యేలాగా ముగిసింది. అవతల ఆక్సిజన్ సమ్మె కూడా సద్దుమణిగింది.

మంత్రిగారనుకున్నారు, మళ్ళీ బయటికి వచ్చింతర్వాత ప్రకాశం ఇంత సబబుగా ప్రవర్తిస్తాడా అని. ప్రకాశం మెదడు మంత్రిగారికి మెదడు అద్దం అసలు దేశం అంతా ఒక పెద్ద రోగం వచ్చి ఒక వారం రోజులు అలమటిస్తే బాగుండని పించింది. అప్పుడు అందరూ సర్దుకుంటారేమో. యుద్ధం అనేకరకాల ఐక్యతని తీసుకురావడం అనుభవం కదా.

యుద్ధమూ, రోగమూ మాత్రమే పరిష్కారమార్గాలయిన దేశంలో జనం మాత్రం ఆ రెండూ కాకుండా పరిష్కారం రావాలని ఆశిస్తోంది. అందుకే ఆస్పత్రిలో మిగతా పేషెంట్లు కొందరు ఇద్దరూ కొంత కాలం పాటు ఆస్పత్రిలోనే ఉండిపోతే బాగుంటుంది, దేశం బాగుపడుతుంది అనుకున్నారు.

సమ్మె మిటంటేత్తే మంత్రిగారూ, ప్రకాశం అలానే అనుకుంటున్నారు. "కాస్త ప్రాణం తెరిపిన పడుతుంది. బయట జంజాటంలోంచి తప్పుకొని ఇక్కడే నాలుగురోజులు విశ్రాంతి తీసుకొంటే అని". వాళ్ళ కర్థం కాంది ఒక్కటే. అప్పుడే, బయట మరో ప్రకాశం వస్తున్నాడు. మరో మంత్రి వస్తున్నాడు. "స్వార్థం కోసం నలుగురి ప్రయోజనాల్ని నాశనం చేసే మంత్రి, ప్రకాశం గూడు పుఠాణీ చేశారని" చాటుకొంటూ రావు గారు అరుస్తున్నారు.

ఇంద్ర ధనుస్సు, దానికి ప్రతిగా వచ్చిన తలకిందులు ఇంద్ర ధనుస్సు ఆన్నికలిసి వొచ్చేలా వర్షం కురుస్తుంది.

# జీవన్మృతుడు

## పులిచేరి రామమోహనరావు

నేటి సమాజంలోని
సగటు మనిషి.
సగం చచ్చినవాడి క్రిందలెక్క !
తాను బ్రతికివున్న
ఘడియలు కాస్తా
జీవికను వెతుక్కోవటంలోనే
వ్యయమయిపోగా -
ప్రతి రాత్రి అతను నిద్రలో చస్తాడు ;
ఉదయమే పునర్జీవితుడై
సమాజపు పల్లకి కొమ్మును
భుజాని కెత్తుకుని
పనిలోకి వెళ్ళిపోతాడు.